




తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ






తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 100 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ శనివారం- 07 - మార్చి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## దేశానికి మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి విముక్తి



- ★నక్సలిజం నిర్మూలనలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా
- ★రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలనుకున్న వారిని భద్రతాదళాలు ఓడించాయన్న షా

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు- ఖతార్ లోని

## భారతీయులకు ట్రావెల్ అడ్వైజరీ

- తీవ్రమవుతున్న ఇరాన్ వర్సెస్ అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం
- ఖతార్ లోని భారతీయులకు కీలక ప్రయాణ మార్గదర్శకాలు ఇచ్చిన దోహాలోని భారత రాయబార కార్యాలయం



ఢిల్లి : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్న నేపథ్యంలో ఖతార్ లోని ప్రవాస భారతీయులకు దోహాలోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం కీలక అడ్వైజరీ జారీ చేసింది. వీసా, ట్రాన్సిట్ , ప్రయాణాల విషయాల్లో చాలా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా ఖతార్ లో చిక్కుకుపోయిన భారతీయులకు సౌదీ అరేబియా మీదుగా ప్రయాణించేందుకు తాత్కాలిక ట్రాన్సిట్ వీసా సౌకర్యాన్ని కల్పించేందుకు రిజిస్ట్రేషన్ లింక్ ను అందుబాటులోకి తెచ్చింది. "సౌదీ అరేబియా నుంచి బయటకు వెళ్లేందుకు కన్ఫార్మ్ టికెట్లు ఉండి, ప్రస్తుతం ఖతార్ లో చిక్కుకున్న భారతీయులకు తాత్కాలిక ట్రాన్సిట్ వీసా సౌకర్యం కల్పిస్తాం.

**దోహాలోని భారత రాయబార కార్యాలయం**


ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ జారీ చేసిన ప్రకటనను కూడా ఇండియన్ ఎంబసీ ఊటంకించింది. గడువు ముగిసిన లేదా ముగియనున్న అన్ని రకాల ఎంట్రీ వీసాలను నెలపాటు పొడిగించినట్లు పేర్కొంది. అయితే ఇది 2026 ఫిబ్రవరి 28 నుంచి అమల్లోకి వస్తుందని

15ఏళ్ల యువతిపై లైంగిక వేధింపులు

## ఎప్ స్టీన్ ఫైల్స్ లో ట్రంప్‌పై ఆరోపణలు!

**వెలుగులోకి మరిన్ని ఎప్‌స్టీన్ ఫైళ్లు- ట్రంప్‌పై సంచలన ఆరోపణలు**

ఢిల్లి : ప్రపంచవ్యాప్తంగా సంచలనం రేపిన ఎప్ స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన కొత్త పత్రాలు మరోసారి చర్చకు దారితీశాయి. ఈ కేసుకు సంబంధించిన మరిన్ని ఫైళ్లను తాజాగా అమెరికా న్యా శాఖ (ఌాజీ) విడుదల చేసింది. ఈ పత్రాల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై తీవ్ర ఆరోపణలు ఉన్నట్లు వెల్లడవడంతో అమెరికా రాజకీయాల్లో మళ్లీ పెద్ద చర్చ మొదలైంది. న్యాయశాఖ విడుదల చేసిన తాజా పత్రాల ప్రకారం, ఒక మహిళ 2019లో ఎఫ్ బీఐ అధికారులకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక ఆరోపణలు చేసింది. తాను 13 నుంచి 15 ఏళ్ల మధ్య వయసులో ఉన్న సమయంలో ఎప్‌స్టీన్ తనను న్యూయార్క్ లేదా న్యూజెర్సీ ప్రాంతాలకు తీసుకెళ్లి ట్రంప్‌కు పరిచయం చేశాడని ఆమె తెలిపినట్లు పత్రాల్లో పేర్కొన్నారు. ఆ తర్వాత



ట్రంప్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆమె ఆరోపించింది.

**మొత్తం 47 వేలకుపైగా పత్రాల విడుదల**

ఆమె వివరాల ప్రకారం, ట్రంప్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని, తనను బలవంతం చేయడానికి ప్రయత్నించాడని ఎఫ్‌బీఐ అధికారులకు తెలిపింది. ఆ సమయంలో తనను కాపాడుకోవడానికి ట్రంప్‌ను నోటితో కొరికినట్లు మిగతా..2లో

ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం

## తప్ప మరొకటి కాదు



- ★కాంగ్రెస్ ప్రభుత్వ 99 రోజుల ప్రణాళికపై హరీశ్ రావు విమర్శలు
- ★గతంలో ఇచ్చిన దరఖాస్తులు ఇంకా చెత్తబుట్టల్లోనే ఉన్నాయని వెల్లడి
- ★రైతు భరోసా ఇవ్వకుండా అన్నదాతలను నడిరోడ్డుపైకి తెచ్చారని ఆగ్రహం
- ★పాలన గాలికి వదిలి పబ్లిసిటీ పాకులాడుతున్నారని మండిపాటు

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'పై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## గత ఎన్నికల్లో మాటలు,

# మూటలతో గెలవలేదు

- చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
- ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు.



హైదరాబాద్, మార్చి 06: చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని

రేవంత్ రెడ్డికి

## కిషన్ రెడ్డి లేఖ

- అంబర్ పేట ఫ్లైఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో అడ్డంకులు
- సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్న కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరిన కేంద్ర మంత్రి



హైదరాబాద్: అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదుర వుతున్న అడ్డంకులను తొలగించాలని కోరుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. గత ఏడాది మే నెలలోనే ఈ ఫ్లై ఓవర్‌ను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించినప్పటికీ, కింద సర్వీస్ రోడ్డు పూర్తికాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కిషన్ రెడ్డి తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయినా, భూసేకరణలో జాప్యం కారణంగా సర్వీస్ రోడ్డు పనులు నిలిచిపోయాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణకు సంబంధించి రూ. 2.54 కోట్ల పరిహారం ప్రభుత్వం చెల్లించినప్పటికీ, కొన్ని శక్తులు అడ్డుతగులుతున్నాయని

## రాజకీయ లబ్ధి కోసం దేవుడిని వాడుకోవడం సరికాదన్న రోజా



- కూటమి నేతలు పుణ్యక్షేత్రాల ప్రతిష్టను దిగజార్చుతున్నారని మండిపాటు
- హామీలు నెరవేర్చలేకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని హితవు

అమరావతి : ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... రాజకీయ లబ్ధి కోసం దేవుడిని, ఆలయాల ప్రతిష్ఠను వాడుకోవడం తగదని హితవు పలికారు. మిగతా..2లో

## పశ్చిమాసియాలో యుద్ధం.. శంషాబాద్ నుంచి 12 విమానాలు రద్దు



- గల్ఫ్ దేశాలకు వెళ్లవలసిన విమానాలు రద్దైనట్లు అధికారులు వెల్లడి
- గల్ఫ్ దేశాల నుంచి రావాల్సిన 12 కూడా విమానాలు రద్దయ్యాయన్న అధికారులు
- ఖతార్, యూఏఈ, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నుంచి రావాల్సిన విమానాలు రద్దు

హైదరాబాద్: శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లవలసిన 12 విమానాలు రద్దయ్యాయి. ఈ మేరకు ఆర్జీఐఏ అధికారులు వెల్లడించారు. పశ్చిమాసియాలో మిగతా..2లో

జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల

## రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది




- ★అసెంబ్లీలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ
- ★తాజా బడ్జెట్ 5 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమన్న పవన్
- ★వైసీపీ హయాంలో విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్, ద్రవ్య వినిమయ బిల్లుపై జరిగిన చర్చలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం

# 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం




- పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు
- 13 ఏళ్ల లోపువారు సామాజిక మాధ్యమాలు వాడకుండా నిషేధిస్తున్నామని 16 ఏళ్ల వారి విషయంపైనా ఆలోచిస్తున్నామని వెల్లడి

అమరావతి : ఏపీలో 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తాజాగా సీఎం చంద్రబాబు అసెంబ్లీలో పిల్లలు సోషల్ మీడియా వినియోగించకుండా నిషేధం విధించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తమ రాష్ట్రంలోని 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు తాజాగా వెల్లడించారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారినపడకుండా అడ్డుకోవడానికే ఈ ముందుజాగ్రత్త చర్యను చేపడుతున్నట్లు తెలిపారు. పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. 13 ఏళ్లలోపు వారు సోషల్ మీడియా ఉపయోగించకుండా నిషేధం విధించనున్నట్లు వెల్లడించారు. ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 13 ఏళ్ల లోపు వారికి సంబంధించి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని ఆ వయసు లోపు వారికి సోషల్ మీడియా అందుబాటులో మిగతా..2లో

శాసనమండలికి వచ్చిన బొత్సను

## ఆత్మీయంగా పలకరించిన నారా లోకేశ్

- ఇటీవల అనారోగ్యం పాలైన బొత్స సత్యనారాయణ
- పూర్తి ఆరోగ్యంతో బొత్స సభకు రావడం సంతోషంగా ఉందన్న లోకేశ్
- లోకేశ్ కి ధన్యవాదాలు తెలిపిన బొత్స



అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ఈరోజు ఒక ఆసక్తికరమైన, ఆరోగ్యకరమైన సన్నివేశం చోటుచేసుకుంది. ఇటీవల వైసీపీ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ స్వల్ప అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందారు. మిగతా..2లో

## మొదటి పేజి తరువాయి

### కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం

## 13 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. 13-16 ఏళ్లలోపు వారికి సంబంధించి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సోషల్ మీడియా వల్ల మన పిల్లలు నష్టపోకూడదని. దానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. టెక్నాలజీని వాడుకుంటే ఆయుధంగా పనిచేస్తుందని, బానిసైతే జీవితాలు నాశనమవుతాయని అన్నారు. దావోస్ లో వెల్లడించిన మంత్రి లోకేశ్: ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో పిల్లలు సోషల్ మీడియా వినియోగించడంపై మంత్రి నారా లోకేశ్ అభిప్రాయాన్ని వెల్లడించారు. అలానే కొద్ది రోజుల క్రితం సచివాలయంలో నిర్వహించిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ బాలబాలికలు సోషల్ మీడియా వినియోగించకుండా నియంత్రించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటించారు. సోషల్ మీడియా అడ్డం పెట్టుకుని అసభ్య దూషణలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. గతంలో అసభ్య పదజాలంతో రెచ్చిపోయిన వారిని వదిలిపెట్టకుండా నియంత్రించగలిగామని గుర్తు చేస్తూ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని, ఏపీని అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### శాసనమండలికి వచ్చిన బొత్సను

## ఆత్మీయంగా పలకరించిన నారా లోకేశ్

అనారోగ్యం నుంచి కోలుకున్న ఆయన ఈరోజు సభకు హాజరయ్యారు. బొత్స సభలోకి రాగానే మంత్రి నారా లోకేశ్ ఎంతో ఆత్మీయంగా స్పందిస్తూ, 'బొత్స సత్యనారాయణ గారు నమస్కారం' అంటూ పలకరించారు. తొలుత బొత్స గమనించకపోవడంతో, మండలి చైర్మన్ మోషేను రాజు జోక్యం చేసుకుని మంత్రి మిమ్మల్ని పలకరిస్తున్నారని తెలియజేశారు. "గురువుగారు (బొత్స) చిన్న అనారోగ్య సమస్యతో బాధపడ్డారు. ఆయన మళ్ళీ పూర్తి ఆరోగ్యంతో సభకు రావడం చాలా సంతోషంగా ఉంది" అని లోకేశ్ అన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ కి బొత్స ధన్యవాదాలు తెలిపారు. రాజకీయంగా వైరిపక్షాలైనప్పటికీ, వ్యక్తిగత ఆరోగ్యం విషయంలో లోకేశ్ చూపిన ఈ గౌరవం సభలో అందరినీ ఆకట్టుకుంది.

### జగన్ హయాంలో ఆర్థిక విధ్వంసం వల్ల

## రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది: పవన్ కల్యాణ్

ప్రసంగిస్తూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ పాలనలో జరిగిన 'ఆర్థిక విధ్వంసం' కారణంగా రాష్ట్రం దాదాపు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్, ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపమని ఆయన కొనియాడారు. ఇన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, సామాజిక భద్రతా పెన్షన్ల కోసమే రూ. 33 వేల కోట్లు కేటాయించడం సీఎం చంద్రబాబు సాహసోపేతమైన నిర్ణయమని ప్రశంసించారు. గత ప్రభుత్వ హయాంలో అనాలోచిత విద్యుత్ కొనుగోళ్ల వల్ల డిస్కంలకు రూ. 12,250 కోట్ల నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థలు రూ. 1.29 లక్షల కోట్ల నష్టాల్లో కూరుకుపోయాయని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 'ట్రూడౌన్' పేరిట ఛార్జీలు తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించామని పవన్ చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 9 లక్షల కోట్ల అప్పులను, రూ. 35 వేల కోట్ల పెండింగ్ బిల్లులను వదిలి వెళ్లిందని విమర్శించారు. ఇందులో ఇప్పటికే రూ. 25 వేల కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు ఇవ్వకపోవడం వల్ల రూ. 8,700 కోట్ల కేంద్ర నిధులు నిరుపయోగమయ్యాయని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం రూ. 7 వేల కోట్లు కేటాయించి ఇంటింటికీ మంచినీరు అందించే ప్రాజెక్టును వేగవంతం చేస్తోందని వివరించారు. "నేను నాటిన చెట్ల ఫలాలు నా కోసం కాదు.. భావితరాల కోసం" అన్న రవీంద్రనాథ్ ఠాగూర్ సూక్తిని ఉటంకిస్తూ, బడ్జెట్‌లో భావితరాల బాగు కోసం సీఎం చంద్రబాబు మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు.

## దేశానికి మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి విముక్తి

ఢిల్లి : దేశంలో నక్సలిజాన్ని తుదముట్టించాలని మోదీ సర్కార్ తీసుకున్న సంకల్పాన్ని పూర్తిచేయటంలో సీఐఎస్ ఎఫ్ కీలకభూమిక పోషించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, తెలంగాణలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఐఎస్ ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఒడిశాలోని ముండలిలో జరిగిన సీఐఎస్ ఎఫ్ 57వ వార్షికోత్సవంలో పాల్గొన్న అమిత్ షా తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కనేవారి కలలను భద్రతా దళాలు కల్లలు చేశాయన్నారు. "ఈ సందర్భంగా దేశప్రజలకు ఒక విషయం స్పష్టం చేయాలనుకుంటున్నా. 2026 మార్చి 31 నాటికి దేశం నక్సల్స్‌రహితంగా మారుతుంది. తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కన్నవారిని భద్రతాదళాలు పూర్తిగా ఓడించి తమ ఆధిపత్యం చాటుకున్నాయి. ప్రధాని మోదీ సారథ్యంలో భద్రతాదళాలకు ఇది అతిపెద్ద విజయం కానుంది."- అమిత్ షా, కేంద్ర హోంశాఖ మంత్రి

## రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

తెలిపారు. తెలంగాణలో 2014 నుం ఇప్పటి వరకు 2,800 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మించామని... అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా చొరవ చూపి, జీహెచ్‌ఎంసీ, ఆర్‌అండ్‌బీ అధికారుల ద్వారా ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

### పశ్చిమాసియాలో యుద్ధం..

## శంషాబాద్ నుంచి 12 విమానాలు రద్దు

ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ దేశాల మధ్య యుద్ధం నేపథ్యంలో విమానాల రద్దు కొనసాగుతోంది. శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలతో పాటు గల్ఫ్ దేశాల నుంచి రావాల్సిన మరో 12 విమానాలు కూడా రద్దయ్యాయి. ఖతార్, యూఏఈ, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియా నుంచి రావాల్సిన విమానాలు రద్దైనట్లు అధికారులు వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 23 వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. దీనితో విమానయాన సంస్థలకు రూ.100 కోట్ల డాలర్లకు పైగా నష్టం వాటిల్లింది. ఇది భారత కరెన్సీలో సుమారు రూ.9,165 కోట్లు. భారత విమానయాన సంస్థలపై కూడా ఈ ప్రభావం అధికంగానే ఉంది.

### రాజకీయ లబ్ధి కోసం దేవుడిని

## వాడుకోవడం సరికాదన్న రోజా

తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో వస్తున్న ఆరోపణలు అసత్యమని, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాజకీయం చేయడానికి వేరే అంశాలు లేకనే దేవుడిని, ఆలయాలను వివాదాల్లోకి లాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల, శ్రీశైలం, అన్నవరం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల ప్రతిష్ఠను కూటమి నేతలు దిగజార్చుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, హోం మంత్రి వంటి ఉన్నత స్థానాల్లో ఉన్న వారు బాధ్యతాయుతంగా మాట్లాడాలని హితవు పలికారు. శాసనమండలి చైర్మన్ స్థానంలో ఉన్న వ్యక్తి కులం, మతం గురించి మాట్లాడటం అత్యంత విచారకరమని వ్యాఖ్యానించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో తమ వైపు తప్పు లేదని ప్రభుత్వం భావిస్తే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతే రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలని ఎద్దేవా చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు అసత్య ప్రచారాలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

### బ్లూస్పారో.. అంతరిక్షం

## అంచు నుంచి దూసుకొచ్చి.. ఖమేనీని టార్గెట్ చేసి..!

ఇజ్రాయెల్-అమెరికా దాడుల్లో తమ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీకోల్పోవడంతో ఇరాన్ ప్రతిదాడులు చేస్తోంది. దాంతో పశ్చిమాసియా రణరంగంలా మారింది. ఖమేనీని అంతం చేయడానికి ఇజ్రాయెల్ బ్లూ స్పారోను ఉపయోగించిందని తెలుస్తోంది. ఫైటర్‌జెట్ నుంచి ప్రయోగించే ఈ బాలిస్టిక్ క్షిపణిని.. మిస్సైల్ ఫ్రమ్ స్పేస్‌గా అభివర్ణిస్తుంటారు. ఇజ్రాయెల్ అభివృద్ధి చేసిన ఈ బ్లూస్పారో 2,000 కి.మీ.దూరంలో ఉన్న లక్ష్యాన్ని ఛేదించగలదు. 6.5 మీటర్ల పొడవు, 1.9 టన్నుల బరువు ఉంటుంది. యుద్ధ విమానం నుంచి ఈ అధునాతన బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగిస్తారు. అది బయటకు దూసుకురాగానే భూవాతావరణం అంచుకు వెళ్లి.. తిరిగి అక్కడి నుంచి భూమి మీద ఉన్న లక్ష్యాన్ని టార్గెట్ చేస్తుంది. అందుకే దీనిని 'మిస్సైల్ ఫ్రమ్ స్పేస్'గా పిలుస్తుంటారు. ఇది చాలాసార్లు శబ్ద వేగంతో నిలువుగా టార్గెట్ మీదకు పడిపోతుంది. దాంతో గగనతల రక్షణ వ్యవస్థలు దానిని గుర్తించి స్పందించడానికి సమయం ఉండదు. ఈ వ్యవస్థలు పైనుంచి నిటారుగా వచ్చే వాటిని అంత సులభంగా గుర్తించలేవు.

ఇరాన్ చౌక డ్రోన్లకు.. ఉక్రెయిన్ క్వాడ్‌కాప్టర్‌తో జవాబు

శత్రుదేశాల నుంచి వచ్చే బాలిస్టిక్ మిస్సైళ్లను అడ్డగించేందుకు ఇజ్రాయెల్ యారో మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను అభివృద్ధి చేసింది. దాని టెస్టింగ్ కోసం ఈ స్పారో క్షిపణులను తయారుచేసింది. ఇందులో బ్లూ, బ్లాక్, సిల్వర్ స్పారో అని మూడు రకాల క్షిపణులు ఉన్నాయి. తొలుత వీటిని టెస్టింగ్ కోసమే తీసుకువచ్చినప్పటికీ.. తర్వాత వాటిని శత్రుదేశాలపైనా ప్రయోగిస్తోంది. అతి తక్కువ సమయంలో అత్యంత కచ్చితత్వంతో చేసే దాడులకు బ్లూ స్పారో బాగా సరిపోతుందని రక్షణరంగ నిపుణులు చెప్తున్నారు. ఇప్పుడు ఇదే ఖమేనీ సహా ఇతర ఉన్నతాధికారులు సమావేశమైన కాంపౌండ్‌ను ఢీకొట్టింది. ఫిబ్రవరి 28 ఉదయం 7.30గంటల సమయంలో ఇజ్రాయెలీ ఎఫ్-15 యుద్ధ విమానాలు, ఇతర ఎయిర్‌క్రాఫ్ట్‌లను

## 15ఏళ్ల యువతిపై లైంగిక వేధింపులు ఎప్ స్టీన్ ఫైల్స్ లో ట్రంప్‌పై ఆరోపణలు!

### మొదటి పేజి తరువాయి



కూడా పేర్కొన్నట్లు పత్రాల్లో నమోదు చేశారు. ఆ ఘటన తర్వాత ఈ విషయాన్ని ఎవరికి చెప్పొద్దని తనకు మరియు తన కుటుంబ సభ్యులకు బెదిరింపు కాల్స్ వచ్చాయని ఆమె చెప్పినట్లు వెల్లడైంది. ఈ ఆరోపణలన్నీ 2019లో ఎఫ్‌బీఐ విచారణ సమయంలో నమోదు చేసిన ఇంటర్వ్యూలో భాగంగా ఉన్నట్లు న్యాయశాఖ అధికారులు పేర్కొన్నారు. అప్పట్లో సేకరించిన పలు ఫిర్యాదులు, ఇంటర్వ్యూలు, వాంగ్మూలాలను పరిశీలించిన తర్వాత మొత్తం 47 వేలకుపైగా పత్రాలను తాజాగా విడుదల చేసినట్లు తెలిపారు. అయితే ఈ కేసులోని కొన్ని పత్రాలపై భిన్నాభిప్రాయాలు కూడా ఉన్నట్లు అధికారులు చెప్పారు. గతంలో విడుదలైన కొన్ని ఎప్‌స్టీన్ ఫైళ్లలో ఈ మహిళ చేసిన ఆరోపణలు నిర్ధారణ కాలేదని, కొన్ని వర్గాలు వాటిని అసత్యంగా పేర్కొన్నాయని తెలిపారు. అందుకే ఆ వివరాలను మళ్లీ పరిశీలనకు పంపినట్లు పేర్కొన్నారు. అనంతరం తుది పరిశీలన పూర్తయిన తర్వాతే తాజా పత్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు న్యాయశాఖ వెల్లడించింది.

పారదర్శకంగా విడుదల చేయాలని డిమాండ్

ఇదిలా ఉండగా, ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన ఫైళ్లను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఎలా నిర్వహిస్తోందన్న అంశంపై అమెరికాలో రాజకీయంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ప్రతిపక్ష డెమోక్రాటిక్ పార్టీ నాయకులు ఈ దర్యాప్తుపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కేసుకు సంబంధించిన అన్ని వివరాలను ప్రభుత్వం పూర్తిగా వెల్లడించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. డెమోక్రాట్ నేతల అభిప్రాయం ప్రకారం, ఎప్‌స్టీన్ కేసు చాలా పెద్ద అంతర్జాతీయ కుంభకోణం. ఇందులో ప్రభావవంతమైన వ్యక్తుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. అందువల్ల ఈ కేసుకు సంబంధించిన ప్రతి పత్రాన్ని పారదర్శకంగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు ఈ ఆరోపణలను ట్రంప్ ఖండించారు. తనకు ఎప్‌స్టీన్ ఫైళ్లతో ఎలాంటి సంబంధం లేదని ఆయన గతంలో పలుమార్లు స్పష్టం చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఎప్‌స్టీన్ కేసు ప్రపంచవ్యాప్తంగా భారీ సంచలనం సృష్టించింది. బాలికలను మోసం చేసి లైంగిక దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న ఎప్ స్టీన్ 2019లో అరెస్టయ్యాడు. అదే ఏడాది జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడంతో ఈ కేసు మరింత వివాదాస్పదమైంది. ఎప్‌స్టీన్ కేసులో ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రముఖుల పేర్లు వినిపించాయి. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు ఇలా అనేక మంది పేర్లు ఈ కేసు చర్చల్లో వెలుగుచూశాయి. అయితే అందులో ఎవరి పాత్ర ఎంత అన్నది పూర్తిగా నిర్ధరణ కాలేదని విచారణ సంస్థలు అప్పట్లో పేర్కొన్నాయి.

### పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు

## ఖతార్ లోని భారతీయులకు ట్రావెల్ అడ్వైజరీ

### మొదటి పేజి తరువాయి

స్పష్టం చేసింది. అయితే పరిస్థితులను బట్టి దీనిని మరింత పొడిగించే అవకాశం ఉంది.

#### భూమార్గం ద్వారా!

అత్యవసర పరిస్థితుల్లో ఖతార్ నుంచి సౌదీ అరేబియాలకు వెళ్లేందుకు 'సాల్వా' అనే భూసరిహద్దు మార్గం ఉంది. ప్రస్తుతం అది తెరిచే ఉందని భారతీయులకు రాయబార కార్యాలయం సమాచారం అందించింది. అమెరికా, బ్రిటన్ లేదా స్కెంజెన్ వీసాలను (కనీసం ఒక్కసారైనా వాడి ఉండాలి) కలిగి ఉన్న భారతీయులు సౌదీ అరేబియాలో 'వీసా ఆన్ అరైవల్' పొందవచ్చని తెలిపింది. ఇతరులు మాత్రం నిర్ణీత నియమాలు, ప్రక్రియల ప్రకారం సౌదీ వీసాకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ సమయంలో ఖతార్ కు వచ్చిన విమాన టికెట్లు, సౌదీ నుంచి బయటకు వెళ్లేందుకు ఉన్న కన్ఫార్మ్ డ్ టికెట్ కాపీలను సమర్పించాల్సి ఉంటుంది. అయితే సాల్వా భూ సరిహద్దు వరకు, అక్కడి నుంచి విమానాశ్రయం వరకు వెళ్లేందుకు ప్రయాణ ఏర్పాట్లను అభ్యర్థులే చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియకు కనీసం 48 గంటల సమయం పడుతుందని భారత రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.

#### భద్రత ముఖ్యం!

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భారతీయులు అందరూ సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకోవాలని భారత రాయబార కార్యాలయం కోరింది. ముఖ్యంగా కిటికీలు, బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని ఖతార్ అధికారులు జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించింది. తాజా వివరాల కోసం ఇండియన్ ఎంబసీ సోషల్ మీడియా ఖాతాలను (ఎక్స్ , ఫేస్ బుక్ , ఇన్ స్టాగ్రామ్ )లను ఫాలో కావాలని స్పష్టం చేసింది. ఇరాన్ ప్రతీకార దాడులు చేస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం ఖతార్ గగనతలం మూసివేశారు. దీనితో విమాన సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అందువల్ల ప్రయాణికులు తమ విమానయాన సంస్థలతో సంప్రదించాలని భారత రాయబార కార్యాలయం పేర్కొంది. ఖతార్ ఎయిర్ వేస్ 2026 మార్చి 7 నుంచి 9 వరకు (దోహా కాలమానం ప్రకారం) అప్ డేట్స్ ఇస్తుందని తెలిపింది. భారతీయుల కోసం తమ ఎంబసీ 24/7 అందుబాటులో ఉంటుందని పేర్కొంది.

#### దీర్ఘకాలిక యుద్ధం తప్పదా?

దాదాపు వారం రోజుల క్రితం ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేశాయి. ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీని అతని కార్యాలయంలోనే అంతం చేశాయి. దీనితో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. పశ్చిమాసియాలో అమెరికా దళాలకు ఆశ్రయం ఇచ్చిన దేశాలపై కూడా దాడులు చేస్తోంది. దీనితో యుద్ధం తీవ్రమైంది. ఈ నేపథ్యంలో అమెరికా, ఇజ్రాయెల్ కూడా దాడులను మరింత ఉద్ధృతం చేశాయి. తాజాగా అమెరికా రక్షణ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని, అయితే తాము తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని చేసేందుకూ అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు.

## ఇది ఉత్తి దండగ ప్రచార పర్వం తప్ప మరొకటి కాదు

### మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం తాజాగా ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ఉత్తి దండగ ప్రచార పర్వమని, ఇది ప్రజలను మభ్యపెట్టే మరో నాటకమని ఆయన ఎద్దేవా చేశారు. దాదాపు 800 రోజుల పాలనలో (రెండున్నరేళ్లు) చేసిందేమీ లేక, ఇప్పుడు ప్రజల దృష్టిని మరల్చేందుకే రేవంత్ రెడ్డి సర్కార్ ఈ కొత్త డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు. గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి స్వీకరించిన లక్షలాది దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని హరీశ్ రావు విమర్శించారు. ఆ దరఖాస్తులకే దిక్కులేదని, ఇప్పుడు మళ్లీ పది వారాల పాటు పది రకాల కార్యక్రమాలంటూ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటన్నారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలు, పాలనా వైఫల్యాలు, కోట్లు కొల్లగొట్టేందుకు చేసిన స్కాముల నుంచి తప్పించుకునేందుకే ఈ 'డైవర్షన్ ప్లాన్' రచించారని మండిపడ్డారు. మీ పాలనలో సగం కాలం పూర్తయినా ఇంకా ఎన్ని రోజులు ప్రచారాలతో నెట్టుకొస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతుల దయనీయ స్థితిని ప్రస్తావిస్తూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పంట కోతల సమయం వచ్చినా ఈ సీజన్ రైతు భరోసా ఇవ్వలేదని, గత సీజన్ పంట బోనస్ ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం యూరియా కూడా సరఫరా చేయలేక అన్నదాతలను నడిరోడ్డు మీదకు ఈడ్చారని, నమ్మించి గొంతుకోసిన ఈ మోసాల గురించి ఇప్పుడు గ్రామసభల్లో రైతులకు ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. అలాగే యువతకు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, జాబ్ క్యాలెండర్‌ను 'జాబ్ లెస్' క్యాలెండర్‌గా మార్చేశారని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ పేరుతో లూటీకి ప్రాధాన్యత ఇస్తూ, నోటిఫికేషన్లను గాలికి వదిలేశారని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు మూలనపడ్డాయని, ఇప్పుడు నైపుణ్య శిక్షణ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి అంటూ ప్రభుత్వం పేర్లు గొప్పగా చెబుతున్నా.. వాస్తవానికి ఆసుపత్రుల్లో మందులు లేక, బడుల్లో వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్ రావు గుర్తుచేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయడం, పారిశుద్ధ్యం నిర్వహించడం కనీస బాధ్యత అని, దానిని కూడా ఒక



ఈవెంట్‌లా మార్చుకోవడం, గొప్పగా చెప్పుకోవడం ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. సోలార్ విద్యుత్, పర్యావరణం, డ్రగ్స్ నియంత్రణ వంటి అంశాలన్నీ కేవలం పత్రికల్లో పబ్లిసిటీ కోసమే తప్ప, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని స్పష్టం చేశారు. పాలనను గాలికి వదిలి పబ్లిసిటీ గారడీలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు గ్రామ గ్రామాన ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీశ్ రావు హెచ్చరించారు.

## గత ఎన్నికల్లో మాటలు, మూటలతో గెలవలేదు

### మొదటి పేజి తరువాయి


వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన



స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు. ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు.

## ప్రపంచ దేశాల ముంగిట పెను సంక్షోభం.. చమురు ధర 150 డాలర్లు అయ్యే అవకాశం

మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కోలుకోలేని దెబ్బ తీసేలా కనిపిస్తోంది. గల్ఫ్ దేశాల నుండి చమురు సరఫరా నిలిచిపోతే, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 150 డాలర్ల(భారతీయ కరెన్సీలో సుమారు రూ.13783)కు చేరుకోవచ్చని ఖతార్ ఇంధన శాఖ మంత్రి సాద్ అల్-కాబీ హెచ్చరించారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల వల్ల తాము అంగీకరించిన ఒప్పందాల ప్రకారం చమురు సరఫరా చేయలేమని ఫోర్స్ మెజ్యూర్ (ఫోర్స్ మెజ్యూర్) గల్ఫ్ దేశాలు ప్రకటించే అవకాశం ఉందని కాబీ తెలిపారు. "యుద్ధం ఇలాగే కొనసాగితే, రాబోయే కొద్ది రోజుల్లో ఎగుమతిదారులు అందరూ తమ చేతులెత్తేయక తప్పదు. చట్టపరమైన బాధ్యతల నుండి తప్పుకోవడానికి ఇది తప్ప వారికి మరో మార్గం లేదు," అని ఆయన 'ఫైనాన్షియల్ టైమ్స్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.




#### ఖతార్ ఎల్ఎన్‌జీ ప్లాంట్‌పై దాడి:

ప్రపంచంలోనే రెండో అతిపెద్ద లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ సరఫరాదారు అయిన ఖతార్ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఖతార్‌లోని అతిపెద్దదైన రాస్ లఫాన్ ఎల్ఎన్‌జీ ప్లాంట్‌పై ఇరాన్ డ్రోన్ దాడి చేసింది. ఈ దాడి కారణంగా జరిగిన నష్టాన్ని ఖతార్ ఎనర్జీ ఇంకా అంచనా వేస్తోంది. మరమ్మతులు పూర్తి కావడానికి ఎంత సమయం పడుతుందో ఇప్పుడే చెప్పలేమని మంత్రి వెల్లడించారు. యుద్ధం ఇప్పుడే ఆగిపోయినా, తిరిగి ఎగుమతులు సాధారణ స్థితికి రావడానికి వారాలు లేదా నెలలు పట్టవచ్చు. ఖతార్‌కు ఉన్న 128 ఎల్ఎన్‌జీ నౌకలలో ప్రస్తుతం కేవలం 6 లేదా 7 మాత్రమే సరుకును లోడ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. మిగిలినవన్నీ వివిధ ప్రాంతాల్లో చెల్లాచెదురుగా ఉండిపోయాయి. దాడుల ముప్పు పొంచి ఉండటంతో కేవలం 24 గంటల్లోనే 9,000 మంది ఉద్యోగులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. "మా సైన్యం నుండి గ్రీన్ సిగ్నల్ వచ్చే వరకు మరియు పూర్తిస్థాయిలో కాల్పుల విరమణ జరిగే వరకు మేము ఉత్పత్తిని ప్రారంభించలేం. మా సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టలేం," అని సాద్ అల్-కాబీ స్పష్టం చేశారు.

# పేద ప్రజలకు ఉచిత సేవలు అందించి మన్ననలు పొందాలి

సూర్యాపేట బ్యూరో మార్చి 6 వార్త నిర్భయం

పేద ప్రజలకు ఉచిత సేవలు అందించి మన్ననలు పొందాలి అని ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చిన్నారి పిల్లల హాస్పిటల్ ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి తో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో హైదరాబాద్ కు వెళ్లకుండా సూర్యాపేట లో అన్ని వసతులతో అన్ని రకాల వ్యాధులకు వైద్యం అందుబాటులో ఉండడం అభినంద నీయమన్నారు. సూర్యాపేట వ్యాపార రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతోందనీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద



ప్రజలకు క్యాంపు లు ఏర్పాటు చేసి ఉచిత వైద్యం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 44 వ వార్డు కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, మున్సిపల్ కౌన్సిలర్ నాగుల వాసు, కొండపల్లి దిలిప్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్




అధ్యక్షులు రావుల రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, నారాయణ ప్రవీణ్ రెడ్డి, నాగేల్లి అరుణ్, 44 వ వార్డు ప్రముఖులు బంధు వీరయ్య, బంధు శ్రీధర్,రాజా రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలి

సూర్యాపేట బ్యూరో మార్చి 6 వార్త నిర్భయం

ప్రతి ఒక్కరు ఆరోగ్యపై శ్రద్ధ వహించాలి అని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి పెండెం వెంకటరమణ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 17 అంబేద్కర్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రజాపాలన ప్రగతి పాలనలో భాగంగా ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపులో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో వైద్య పరీక్షలు, శిబిరాలను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి పరీక్షలు, గైనకాలజీకి సంబంధించిన వైద్యులు, చిన్నపిల్లల వైద్యులు అందరూ అందుబాటులో ఉంటారని తెలిపారు. పేషెంట్లను పరీక్షించి అవసరమైన రోగనిర్ధారణ పరీక్షలతో పాటు వారికి మందులు




ఉచితం ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ భైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్,

డాక్టర్ అమూల్య, అకౌంటెంట్ రవి, ఏఎన్ఎం పుష్పలత, సునీత ,ధనమ్మ, జోష్ణ, కుమారి, టెక్నీషియన్ భార్గవి, ఎస్కే ఖాదర్, అజయ్, ఇరుగు కృష్ణ, కుంచం రాజు, అఖిల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ని ప్రధానిగా చేయడమే లక్ష్యం

**ముందుకెళ్దాం పాత కొత్త తేడా లేకుండా కష్టపడదాం.**

**కమిటీల ఏర్పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి.**

వనపర్తి ప్రతినిధి మార్చి 6 (వార్త నిర్భయం)

వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డిలు భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ని చేసేంతవరకు విశ్రమించ కూడదని, ప్రతి ఒక్కరం సంఘటితంగా పనిచేసి క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారులిబిఈ నెల 9వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు బూత్ స్థాయి కమిటీ, వార్డ్ కమిటీ, గ్రామ కమిటీ, మండల కమిటీ, పట్టణ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ గతంలో మాదిరి కాకుండా ప్రస్తుతం బూతు అధ్యక్షుడిని కూడా నియమిస్తుందన్నారులిబిఓటు హక్కు ఉన్న బూతులోనే అక్కడి నాయకుడు బూతు అధ్యక్షుడిగా వ్యవహరిస్తాడని ఉదాహరణకు వనపర్తి ఎమ్మెల్యే కి మంగంపల్లిలో ఓటు హక్కు ఉందని ఓటు హక్కు ఉన్న బూత్ కి ఎమ్మెల్యే గారి బూత్ అధ్యక్షుడిగా ఉంటారని వారు తెలిపారు వీటితోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విభాగాలను సైతం ఏర్పాటు చేస్తారని అలాగే ఎన్ ఎస్ యు ఐసంఘాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు కాంగ్రెస్ మహిళా విభాగం కూడా ఎన్నుకోబడుతుందని ఎవరైతే ఉత్సాహంగా పని చేసేందుకు ముందుకు వచ్చిన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని వారు తెలిపారు క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ పూర్తి సంసిద్ధంగా ఉందని పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారులిబి



కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని ఎవరు కూడా నిరాశ చెందకుండా పార్టీ కోసం పని చేయాలని వారు సూచించారు ఈ పత్రిక సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, కౌన్సిలర్లు మాజీ పాష్ గారిని కాంగ్రెస్పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు

# ప్రైవేట్'కు దీటుగా ప్రభుత్వ పాఠశాల

సూర్యాపేట బ్యూరో మార్చి 6 వార్త నిర్భయం

ప్రతి ఒక్కరూ తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల పనిచేస్తాయని 17 వార్డు కౌన్సిలర్ భైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చింతలుచెరువు ప్రాథమిక పాఠశాలలో మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదట్లో ఈ ప్రభుత్వ పాఠశాలలో అతి తక్కువ పిల్లలు ఉండేవారని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చేశామని అన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఎంచుకొని ఆ లక్ష్య సాధన కోసం చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విధంగా ఎంకరేజ్



చేయాలని అన్నారు. అనంతరం గెలిచిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కొణిదల దుర్గ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఆర్ సతీష్ బాబు ఉపాధ్యా యురాలు రజిని, మెహనజ్, పొల్లోజు ఉపేంద్ర, కుంచం మహేశ్వరి, బొజ్జ భవాని, సునీత

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన వనపర్తి ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి మార్చి 6 (వార్త నిర్భయం)

వనపర్తి జిల్లాల్లో గురువారం రాత్రి రేవల్లి మండలం కొంకలపల్లి గ్రామానికి చెందిన ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెంద మరో 8 మందికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. ఈ క్రమంలో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు హైదరాబాద్ నుంచి నేరుగా ఆసుపత్రికి చేరుకుని ప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు. ప్రమాదానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు... కొంకలపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కురుమూర్తి తన కుటుంబ సభ్యులతో జనుంపల్లిలోని మంత్రాలమ్మ అమ్మవారికి పూజలు చేసి తిరిగి వస్తున్న సమయంలోజనుంపల్లి కొంకలపల్లి మధ్యన గల ఏదుల టర్నింగ్ లో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వీరి ఆటోను ఢీ కొట్టిందిలిబిఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు అయ్యాయి మృతి చెందిన వారిలో వెంకటస్వామి, సుమిత్ర ఉన్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మృతదేహాలను చూసిన అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సైతం పరామర్శించు నాణ్యమైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వపరమైన ఆర్థిక సహాయం అందిన చూస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో రేవల్లి మండల నాయకులు కాంగ్రెస్



పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యను అభ్యసించే విద్యాలయాన్ని పరిశుభ్రతగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**విద్యార్థులతో కలిసి శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.మేఘారెడ్డి .**


వనపర్తి ప్రతినిధి మార్చి 6 (వార్త నిర్భయం)ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వనపర్తి జిల్లా మహిళా డిగ్రీ కళాశాలలో చేపట్టిన సమాధానం కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణము చీపురుతో చీపురులతో శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు విద్యార్థులు వారు విద్యను అభ్యసించే విద్యాలయాన్ని పరిశుభ్రతగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## ఏదుల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

## మంత్రాలమ్మ జాతర కు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం

### ఇద్దరూ అక్కడక్కడే మృతి







ఏదుల మండలం మార్చి06( వార్త నిర్భయం ) ప్రమాదమైన అనంతపురం పై పరారైన ట్రాక్టర్ డ్రైవర్ రేవెల్లి మండలం కేంద్రం ఏదుల మండలం సమీపంలో గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దైవ దర్శనం అనంతరం రాత్రి 10 గంటలకు వస్తుండగా ప్రమాదం జరిగింది ఈ క్రమంలోని ఏదుల సమీపంలో రెండు ట్రాక్టర్ల డోర్లు ఆటోకు బలంగా ఢీ కొట్టింది దీంతో కుమార్ వెంకటయ్య ( 52) అక్కడక్కడ మృతి చెందగా హాస్పిటల్ తరలిస్తుండగా సుమిత్రమ్మ మృతి చెందారు మరో ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి గాయపడిన వారికి వనపర్తి ఆసుపత్రికి తరలించారు అటు ప్రమాదం డాక్టర్ డ్రైవర్ పరారయ్యాడు ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## సోమశిల బ్రిడ్జి కీలకంగా ప్రజల్లో ఆనంద వ్యక్తం

### కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



నాగర్ కర్నూల్ మండలం 06( వార్త నిర్భయం)

నాగర్ కర్నూల్ జిల్లా.సోమశిల ఐకానిక్ వంతెన నిర్మాణానికి కీలక ముందడుగుకృష్ణా నదిపై సోమశిల వద్ద ప్రతిష్టాత్మక బ్రిడ్జి నిర్మాణానికి మార్గం సుగమం వంతెన నిర్మాణానికి అవసరమైన అటవీ అనుమతులు మంజూరు 24.66 హెక్టార్ల అటవీ భూమి మళ్లింపుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్అటవీ అనుమతులు రావడంతో పనులు త్వరలో ప్రారంభమయ్యే అవకాశం వంతెన నిర్మాణంతో నాగర్ కర్నూల్ కర్నూల్ జిల్లాల మధ్య రాకపోకలు సులభంప్రాంతీయ అభివృద్ధికి సోమశిల బ్రిడ్జి కీలకంగా మారనుందనీస్థానిక ప్రజల్లో ఆనందం వ్యక్తం

## రేవల్లిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్ ర్యాలీ ఘనంగా ప్రారంభం,





రేవల్లి మార్చి 6 (వార్త నిర్భయం)

'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, 06-03-2026 ఉదయం రేవల్లిలో పారిశుధ్య డ్రైవ్ ప్రారంభ ర్యాలీ నిర్వహించారు. జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ గ్రౌండ్ నుండి బస్టాండ్ వరకు సాగిన ర్యాలీలో అధికారులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. యూనియన్ బ్యాంక్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం సమీపంలో "99 ణూూ ౘాజుxూచీ ౧ూూచీ" బ్యానర్తో బృందం ఫోటో దిగడం కార్యక్రమానికి హైలైట్గా నిలిచింది. 06 నుండి 15 మార్చి వరకు రహదారుల శుభ్రత, కాలువల పూడికతీత, ప్రభుత్వ భవనాల క్లీనింగ్, బ్లీచింగ్-సున్నం, నీటి ట్యాంకుల శుభ్రత వంటి పనులు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఏదుల ఎర్రగట్టు పై వెలసిన వైభవంగా నవగ్ర పూర్ణ ప్రతిష్ట



ఏదుల మండలం మార్చి06 (వార్త నిర్భయం)



ఏదుల మండల కేంద్రంలోని సీతారామాంజనేయ శివా పంచాయతీల ఆలయంలో నవగ్రహా పూన ప్రతిష్ట వేడుకలు ఘనంగా జరిగాయి ప్రధాన అర్చకులు లక్ష్మి కాంతాచార్యులు ఆధ్వర్యంలో ధ్వజోరోహణ నవగ్రహా ప్రతిష్ట ఒంటి కార్యక్రమాలకు శాస్త్రపకంగా నిర్వహించారు ఈ ఆధ్యాత్మికంగా కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు అద్య సంకలో పాల్గొనారు ఇటువంటి కార్యక్రమము తెలంగాణ రాష్ట్రంలో ఎవరు కూడా చేయలేని ఆధ్యాత్మికంగా మన ఏదుల ఎర్రగడ్డపై స్వామి కృప ఉంటే ఎలాంటి ఎన్నో ఈ ఆధ్యాత్మికంగా మరి ఎన్నో సేవలు చేసుకుంటామని భక్తులు యొక్క కమిటీ యొక్క వాళ్ల యొక్క విన్నపం అధిక సంఖ్యలో హరి భజనలు కోలాటాలు బొడ్డెమ్మలు భారీగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## తడి పొడి చెత్తలను వేరువేరుగా అందించాలి



సూర్యాపేట బ్యూరో మార్చి 6 వార్త నిర్భయంతడి పొడి చెత్తలను వేరుచేసి ప్రతి వీధిలోకి వచ్చే ఆటోలకు ప్రజలు అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్ష్మాధి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి కోరారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 42వ వార్డు ఇందిర పార్కు వద్ద ప్రజాపాలన ప్రగతి పాలనలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రతి ఇంట్లో రెండు రకాల చెత్తను తప్పనిసరిగా వేరు చేస్తేనే దాన్ని మళ్లీ ఉపయోగంలోకి తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వెయ్యకుండా వర్మి కంపోస్టులను వినియోగించుకోవాలని అన్నారు. చెత్తను డ్రైనేజీ, మోరీ, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, శానిటైజర్ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, కౌన్సిలర్ అంగిరేకుల నాగార్జున, వాడు ఆఫీసర్ సాయి ప్రణతి, వార్డు జవాన్ వెంకన్న, ఉప్పల శ్రీనివాస్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.**

**ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం లో పాల్గొని**

పలు అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్. కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశాలలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని పలు అంశాలను ప్రస్తావించారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షులు చిన్నారెడ్డి మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి వనపర్తి వనపర్తి తూడి మేఘారెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్ల కోత్వాల్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ఐదు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారుఅటవీ శాఖకు సంబంధించిన చిన్న సమస్యల పైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో అవి ఏళ్ల తరబడిగా అపరిష్కృతంగానే ఉంటున్నాయని ఆయన మంత్రిగారు దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా హాస్పిటల్స్ లో అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే వారిని హైదరాబాద్ సిఫారసు చేస్తున్నారని ఆస్పత్రులలో కావలసిన అన్ని సదుపాయాల ఏర్పాటు కోసం మంత్రి దృష్టి సారించారని ఆయన కోరారు సమృద్ధిగా యూరియా ఉన్న చిన్న చిన్న సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆన్లైన్ బుకింగ్ లాంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారులిబిఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి బేస్మెట్ లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో పూర్తిస్థాయి అవగాహన లేదని లబ్ధిదారులకు అందుకు సంబంధించిన అవగాహన కల్పించేలా చూడాలని ఆయన సూచించారు వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొన్ని ప్రాంతాల్లో ఒకలాగా మరికొన్ని ప్రాంతాల్లో ఇంకోలా



ఉందని అలాంటి సమస్య లేకుండా సంబంధిత అధికారులు పరిష్కరించాలన్నారు.ప్రజా రవాణాలకు సంబంధించి ఆటోల లో ఇతరత్రా రవాణా వాహనాలలో ఎక్కువమందిని కూర్చో బెట్టడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆర్ టివో అధి కారులు దృష్టి సారించి ప్రమాదాల నివారణ పై చర్యలు తీసు కోవాలన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు

# యుద్ధోన్మాది అమెరికా చర్యలను ఖండిద్దాం.

**యుద్ధాలతో నష్టమే తప్ప.. మేలు ఉండదు.**

**శాంతి చేర్చలే.. అభివృద్ధికి ఆనవాళ్లు.**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ.**

వనపర్తి ప్రతినిధి మార్చి 6 (వార్త నిర్భయం)వనపర్తి జిల్లా రాజానగరం రోడ్డు బంకేట్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు ప్రపంచ పోలీసుగా పెద్దగా తనకు తానే ప్రకటించుకొని యుద్ధోన్మాదిగా వ్యవహరిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యలను యావత్ భారత దేశ ప్రజలంతా ఖండించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ మార్క్సిస్టు వనపర్తి జిల్లా విస్తృత స్థాయి సమావేశాలు జిల్లా కేంద్రం పరిధి రాజనగరంలోని విక్టోరియా సెమినార్ హాల్లో శుక్రవారం బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధి; గా హాజరైన రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరై మాట్లాడారు. అమెరికాలో రెండవసారి అధికారంలోకి వచ్చిన అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచంలోనే అభివృద్ధి చెందుతున్న, చెందిన దేశాలపై సహజ వనరుల దోపిడీ కోసం ఏకంగా యుద్ధాలను ప్రకటిస్తుండడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవల కాలంలో మిత్ర దేశాలతోనూ శత్రుత్వాలు పెంచుకునేలా వ్యవహరిస్తూ సమాజంలో యుద్ధ వాతావరణన్ని ప్రేరేపిస్తుండడం బాధాకరమైన విషయం అన్నారు. ఇటీవల కాలంలోనే వెనిజులా అధ్యక్షుడు మధురో ఆయన భార్య వారి ఇంట్లో నిద్రిస్తుండగా అర్ధరాత్రి అమెరికా సైన్యం వారి ఇంటిని చుట్టుముట్టి దాడి చేసి నిర్బంధించారని తెలిపారు. తెల్లారేసరికి అమెరికాకు తరలించి న్యూయార్క్ లోని జైల్లో వెనిజులా అధ్యక్షుడిని పెట్టడం ట్రంప్ వినాశక చర్యలకు అద్దం పడుతుందని తెలిపారు. అలాగే అమెరికాకు గత నాలుగు దశాబ్దాలుగా ఒంటరి పోరు చేస్తూ అమెరికాకు లొంగకుండా తమ దేశాన్ని రక్షిస్తున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేని నివాసంపై ఏకకాలంలో 30 బాంబులను కురిపించి విధ్వంసం సృష్టించి హత్య చేశారని తెలిపారు. ఆయా దేశ వనరులను కాపాడుకుంటూ పాలన సాగిస్తున్న దేశాలపై అమెరికా పెత్తనం చెల్లాయించేందుకు, సహచ వనరులను కొల్లగొట్టేందుకు, తమకు ఎదురులేని సమాజ నిర్మాణం కోసం ఇలాంటి దశర్యలకు పాల్పడుతూ ఆస్తి ప్రాణ నష్టాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. ఇరాన్ పైన దాడి చేసేందుకు ఇజ్రాయిల్ ను పావుగా వాడుకొని అమెరికా ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై యుద్ధ ట్యాంకులతో విధ్వంసానికి పాల్పడుతోందన్నారు. ఇలాంటి యుద్ధాలకు భయపడకుండా ఇజ్రాయిల్ అమెరికాకు ఎదురు రోడ్డుతో వారి బెదిరింపులకు లొంగక ధైర్యంగా యుద్ధ ట్యాంకులతోనే ఎదుర్కొంటున్న వీరగంకు సిపిఎం సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని తెలిపారు. భారతదేశంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోతూ ఇరాన్ పై దాడిని ఖండించడం లేదని విమర్శించారు. ఇరాన్ పై దాడిని ప్రధాన మంత్రి మోడీ నోరు మెదపకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందన్నారు. భారతదేశ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని మోదీ అమెరికాకు తాకట్టు పెట్టడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోం దని అన్నారు. అలాగే దేశంలో బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చాక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రం ఇటీవల రద్దు చేసిందని జాన్ వెస్లీ అన్నారు. ఆ పథకం స్థానంలో ఇవి బిజీ రాంజీ చట్టాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. గతంలో ఉన్న ఉపాధి హామీ పథకం చట్టంలో కేంద్రం 90 శాతం నిధులను కేటాయిస్తే రాష్ట్రం అది శాతం నిధులను కేటాయించి దేశంలో నిరుపేదలైన కూలీలకు వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పించే వారన్నారు. ప్రస్తుతం తెచ్చిన విబిజి రాంచి పథకం ద్వారా రాష్ట్రం 40% నిధులు కేంద్రం 60% నిధులు కేటాయించాలని ఉందని, ఈ నిబంధనలో తీవ్రంగా వ్యతిరేకించాల్సింది రాష్ట్రం తన వాటా నిధులను ఖర్చు చేశాకే కేంద్రం భరించాల్సిన 60 శాతం నిధులను విడుదల చేస్తామని చట్టంలో పేర్కొనడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. ఇలాంటి నిబంధనలు పెట్టి వంద రోజులు పనిని 125 రోజులకు పెంచాలని గొప్పలు చెప్పడం తప్పితే దేశంలో 30 కోట్ల మంది భారతీయులకు ఉపాధి హామీ హక్కును కోల్పోయేలా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ హక్కు పేదలకు పులక్కే కాకుండా తిరుగుబాటు ద్వారా పాత చట్టాన్ని కొనసాగించేలా సాధించుకోవాల్సిన అవసరం ఉందని





చెప్పారు. ఇటీవల తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు దేశంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు పోరాటాలు సమ్మెలు వంటివి చేపట్టి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించుకునేలా ఉద్యమాలు నడపల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజలకు నష్టం చేకూర్చే ఎలాంటి చట్టాన్ని అయినా సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. ఇటీవల కాలంలో దేశంలో రాష్ట్రంలో విపరీతమైన కుల అసమానతలతో కూడిన దాడులు పెరుగుతున్నాయని, వాటిని సిపిఎం ఖండిస్తుందన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జాతర సందర్భంగా అగ్రవర్ణాల పెత్తందారులు గ్రామానికి చెందిన ఒక కుటుంబం పై దాడి చేసి రెండు నెలల పసికందును హత్య చేశారని, ఈ ఘటనలో రాజకీయ జోక్యం లేకుండా దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దోషులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడంతో పాటు అత్యంత కఠినమైన సెక్షన్లను విధించి దుర్మార్గులను కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం పాలకవర్గాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఆర్ గ్యారంటీలు ఉన్నాయని వాటిని సంపూర్ణంగా అమలు చేసే బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రాజు, జిల్లాకమిటీ సభ్యులు జి వెంకటయ్య బాల్య నాయక్ వెంకట్ రాములు మేకల ఆంజనేయులు మహబూబ్ పాషా వెంకటేష్ పరమేశ్వర చారి ఎం కృష్ణయ్య ఎస్ రాజు రేమద్దుల సిపిఎం గ్రామ సర్పంచ్ నిరంజన్ పిల్లరాల్లపల్లి తెల్ల రాళ్లపల్లి సిపిఎం గ్రామ సర్పంచ్ జంబులయ్య సిపిఎం వనపర్తి 18 వ వార్డు కౌన్సిలర్ గంధం మదన్, మండల, శాఖా కార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై, అమెరికా- ఇజ్రాయిల్ సంయుక్త సామ్రాజ్యవాద దాడులను ఖండించండి

**కొత్తపల్లి శివకుమార్ సి.పి.ఐ( ఎం-ఎల్ )మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి**

సూర్యాపేట బ్యూరో మార్చి 6 వార్త నిర్భయం

ఇరాన్ పై, అమెరికా -ఇజ్రాయిల్ దేశాల సంయుక్త సామ్రాజ్యవాద దాడులను ఖండించాలని ప్రజలకు ప్రజాస్వామిక వాదులకు, సి.పి.ఐ(ఎం-ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ విజ్ఞప్తి చేసినారు. అమెరికన్ సామ్రాజ్యవాద దాడులను నిరసిస్తూ ఈరోజు సూర్యాపేట కొత్త బస్టాండ్ వద్ద ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపి అనంతరం ఆయన మాట్లాడినారు. ఈ సందర్భంగా కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ, అరబ్ దేశాలలో ఉన్న ఆయిల్,సహజ వాయువుల దోచుకొనుట కొరకు ట్రంపు కుట్రలు పన్నిన్నారని ఆయన ఆరోపించారు . ఒక కుక్కను చంపాలంటే పిచ్చికుక్క అని ప్రచారం చేయాలని సామెతను ఆధారం చేసుకుని, ట్రంప్ తను ఏ దేశంలో అయితే దోపిడీ చేయాలనుకుంటున్నాడో, ఆ దేశం పై రకరకాల దుర్మార్గపు ప్రచారాలను, తన పెయిడ్ వార్తా సంస్థల ద్వారా ప్రపంచానికి చాటి, ఆ తర్వాత ఆదేశాలపై దాడి చేయడం ట్రంపు కు సహజ అలవాటైపోయిందని ఆయన ఆరోపించారు. వెనుజులపై దాడి చేసిన ఇరాన్ పై దాడి చేసిన తన గోబెల్స్ ప్రచారం ద్వారా ప్రపంచాన్ని నమ్మించి దాడులు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలను మరిచిన ట్రంపు కనీసం పాఠశాలలను కూడా వదిలిపెట్టకుండా మిస్సైల్స్ దాడి చేయడం ద్వారా ఒక పాఠశాలలో 185 మంది పిల్లలు అందులో 165 మంది బాలికలు మరణించడం ట్రంపు అరాచకానికి అద్దం పడుతుందని ఆయన అన్నారు. ఇంతటి హేయమైన చర్యలకు,దుర్మార్గాలకు పాల్పడుతున్న అమెరికన్ సామ్రాజ్యవాదులను, ఆయనకు తొత్తులుగా దళారులుగా వ్యవహరిస్తున్న భారత్,ఇజ్రాయిల్ పాలకుల చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ముక్తకంఠంతో ఖండించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ



సభ్యులు కామ్రేడ్ కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య, టియుసిఐ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గొడ్డలి నరసయ్య,శేషగిరి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు భీమనపల్లి ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి నితిన్, నవీన్, నారాయణ,బాలస్వామి,పజ్జూరి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి సాధ్యం

**విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి**

**మిర్యాల జానకి రెడ్డి**

సూర్యాపేట బ్యూరో మార్చి 6 వార్త నిర్భయం

విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని యువజన నాయకులు మిర్యాల జానకి రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలోని తాళకమ్మంపహడ్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిర్యాల జానకిరెడ్డి సుమారు ఎనిమిది వేల రూపాయల సొంత ఖర్చుతో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులతో పాటు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విద్యార్థులను విద్యారంగంలో ప్రోత్సహించాలనే సంకల్పంతో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులతోపాటు పరీక్ష సామాగ్రి అందజేస్తున్నానని, అదేవిధంగా పదవ తరగతిలో ప్రతిభ



కనబరిచిన వారికి ప్రథమ బహుమతి కింద 5,016, ద్వితీయ బహుమతి కింద 4,016 లు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ శాతం పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నందున వారిని విద్యారంగంలో ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు తోడ్పాటు అందించాల్సిన అవసరం తెలిపారు. గత పది సంవత్సరాలుగా పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు తన వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రామానికి చెందిన మిర్యాల జానకిరెడ్డిని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనయ్య, ఉపాధ్యాయులు ఆడెం, యువకులు గుడిపూడి రాము, లక్ష్మణ్, రాము, హరీష్, సందీప్,శేఖర్ రెడ్డి, లింగారెడ్డి, బద్రి తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ లో నాగర్ కర్నూల్ కుమ్మెర బాధితుల తో భారీ ధర్నా





నాగర్ కర్నూల్ మండలం మార్చి06 (వార్త నిర్మియం)



నేడు(06-03-2026) హైదారాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద బీసీ ఎస్సీ ఎస్టి జెఎసి & రజక సంఘాల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర బాధితులకు న్యాయం చేయాలని ధర్నా చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జే సి రాష్ట్ర చైర్మన్ డా.విశారదన్ మహారాజ్ & ఎం ఎల్ ఎస్ సి నలికంటి సత్యం & రజక సంఘాల రాష్ట్ర నాయకులు, డి సి ఐ ఎఫ్ చిరంజీవులు సార్( ఆర్ ఇ టి డి హై ఏ ఎస్ ), బి సి ఐ ఎఫ్బాలగోని బాలరాజ్ గౌడ్ , మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీసీ కుల సంఘాలు, వివిధ సంఘాల మద్దతు తెలియజేయడం జరిగింది.

## పరిశుభ్రత కార్యక్రమాల్లో అందరూ పాల్గొనాలి

**పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలి**

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరిస్తాం..**

**మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

సూర్యాపేట బ్యూరో మార్చి 6 వార్త నిర్భయం



సూర్యాపేట మున్సిపాలిటీ నుంచి "99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" ప్రారంభం. సూర్యాపేట.. ..99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు నిర్వహించే పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్రగతి కార్యాచరణలో మొదటి థీమ్గా చేపట్టిన "పరిశుభ్రత" కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ వద్ద నుంచి కలెక్టర్ చైర్మన్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుంచి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశుభ్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్ను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.మార్చి నెల ఆర్థిక సంవత్సరానికి చివరి నెల కావడంతో మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఉన్న పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు పారిశుధ్య పనులను మరింత వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,ఈఈ కిరణ్, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు,కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి కోసమే ప్రణాళిక.. ప్రజల కోసమే పాలన.

## 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం

**మున్సిపల్ అభివృద్ధి పథకంలో నడిపిస్తామంటూ కౌన్సిలర్ల ప్రమాణం**

**దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**



దేవరకద్ర మార్చ్ 6 వార్త నిర్భయం : - మునిసిపాటికి ప్రగతి వెలుగులు తీసుకురావడమే లక్ష్యంగా 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ప్రభుత్వం శ్రీకారం చుట్టామని దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. మున్సిపాలిటీకి ప్రగతి వెలుగులు తీసుకురావడమే లక్ష్యంగా 99 రోజుల కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో పార్టీలకు అతీతంగా ప్రభుత్వానికి, అధికారులుకు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవ కులకు, యువజన సంఘాలు, విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరిట 99 రోజుల కార్యక్రమానికి దేవరకద్ర మున్సిపాలిటీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులతో సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే జిఎంఆర్, మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగేందర్ రెడ్డి, నరేష్ బాబు లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ముందు రోడ్డుపైన చీపురులు పట్టి చెత్తను ఊడుస్తూ పరిశుభ్రత కార్యక్రమంపై శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ కౌన్సిలర్ల సహకారంతో ప్రతి వారంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేసి, దేవరకద్ర మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెట్టాలని సూచించారు. మున్సిపాలిటీ నిధులతో పాటు తాను కూడా నిధుల పరంగా అధిక మొత్తంలో హెచ్చించేందుకు సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేస్తే సమస్యలు వాటి అంతట అవే పరిష్కారం అవుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి రూపొందించిన షెడ్యూల్ ను అనుసరిస్తూ ప్రగతి వెలుగులు అందించాలని సూచించారు. కొత్త పాలకులు ఈ కార్యక్రమాన్ని ఒక సవాలుగా తీసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మున్సిపాలిటీలో సిసి రోడ్లు, కాలువలు, ఇతర నిర్మాణ కార్యక్రమాలు ఇప్పటికే పెద్ద ఎత్తున చేపట్టామని, ఇంకా భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉంటాయని ఎమ్మెల్యే వెల్లడించారు. నిధులకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉండవని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను కూడా విజయవంతంగా నిర్వహించాలని ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం అందించాలని ఎమ్మెల్యే సూచించారు.

**పర్యావరణ పరిరక్షణ లక్ష్యం.**

**మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి**



పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఈ 99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రతివార్డులోనూ పారిశుద్ధ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, మొక్కలు నాటడం, సమస్యలు తీర్చడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులు ఈగలు, దోమలు, పందులు ఎక్కడ కనిపించకుండా ఎప్పటికప్పుడు మందులు చల్లుతూ వీధులను పరిష్కారంగా ఉంచాలని సూచించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇక పారిశుద్ధ్యం లక్ష్యంగా పాలనా వ్యవస్థను ముందుకు నడిపించాలని ఆమె వెల్లడించారు. ఇందుకు అవసరమైన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తానని ఆమె స్పష్టం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, వైద్యులు డాక్టర్ శరత్ చంద్ర, తాసిల్దార్ దీపిక రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, అరుణ చంద్రమౌళి, దొబ్బలి అంజలి రామాంజనేయులు, మణెమ్మ బాలరాజ్, రాజు, జోగి గోవిందు, నర్సింలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.